సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ
గురువారం | 25 | జనవరి | 2024



.. మనమే ప్రథమం

నూతన విద్యా విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తున్న రాష్ట్రాల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు.

10లో



పాపం పసివాళ్లు...

అభం శుభం తెలియని ఆ చిన్నారులు ఆడుకుంటూ తమ నివాసం సమీపంలోని ఉమ్మెత్త చెట్టు కాయలు తిని అస్వస్థతకు గురయ్యారు.

10,950 క్యూసెక్కుల విడుదల



ధవళేశ్వరం: గోదావరి డెల్టా కాలువలకు బుధవారం 10,950 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టాకు 3,150, మధ్య డెల్టాకు 2,300, పశ్చిమ డెల్టాకు 5,500 క్యూసెక్కుల నీటిని వదిలారు. బ్యారేజీ వద్ద 9.55 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది.

న్యూస్‌రీల్

ఎన్‌ఎంఎంఎస్‌కు 140 మంది అర్హత

రాయవరం: నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్‌కు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి 140 మంది విద్యార్థులు అర్హత సాధించారు. రామచంద్రపురం, కొత్తపేట, అమలాపురం రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో గతేడాది డిసెంబర్ 3న ఈ పరీక్ష నిర్వహించారు. మొత్తం 15 పరీక్షా కేంద్రాల్లో 3,051 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, వీరిలో 140 మంది స్కాలర్‌షిప్ పొందేందుకు ఎంపికయ్యారు. వీరిలో అమలాపురం డివిజన్‌కు చెందిన 64 మంది, రామచంద్రపురం డివిజన్‌కు చెందిన 76 మంది ఉన్నారు. అమలాపురం డివిజన్ పరిధిలోని ఐ.పోలవరం మండలం మురమళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు అత్యధికంగా అర్హత సాధించారు. కాగా.. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన అర్హత పరీక్షలో ఎంపికైన 141 మంది విద్యార్థులు నేషనల్ పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవడానికి ఈనెల 31 తుది గడువుగా విధించారు. విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరును మెరిట్ కార్డుపై ముద్రించిన విధంగా నమోదు చేయాలి. 2023 ఫిబ్రవరిలో అర్హత సాధించిన వారి వివరాలు శతశాతం నమోదు చేసుకున్నట్లుగా సమాచారం. నాలుగు సంవత్సరాల్లో అర్హత సాధించి, ఇప్పుడు రెన్యువల్ చేసుకునే విద్యార్థులు తమ వివరాల నమోదు సమయంలో తప్పులు వస్తే ఈనెల 27వ తేదీలోగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలి.

తాడికోనలో వందశాతం కులగణన



సిబ్బందిని అభినందిస్తున్న ఎంపీడీఓ కృష్ణమోహన్

అల్లవరం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే మండలంలోని తాడికోన సచివాలయంలో వంద శాతం జరిగిందని ఎంపీడీఓ కృష్ణమోహన్ బుధవారం తెలిపారు. ఈ నేపథ్యంలో తాడికోన సచివాలయ సిబ్బంది, వలంటీర్లను ఆయన అభినందించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జిల్లాలోనే వంద శాతం నమోదు చేసిన సచివాలయంగా తాడికోన ప్రథమ స్థానంలో ఉందన్నారు. కార్యదర్శి అడబాల రాజ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అంకితభావంతో సర్వేను తక్కువ సమయంలో పూర్తి చేశారని కొనియాడారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని, మిగతా సచివాలయాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లకు ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి లక్ష్మణరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

వాయుసేనలో ప్రవేశానికి 6 వరకూ దరఖాస్తులు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వాయుసేన సార్జెంట్లు

అమలాపురం రూరల్: కేంద్రం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకంలో భాగంగా వాయుసేనలో ప్రవేశానికి ఫిబ్రవరి 6వ తేదీ వరకూ ఆన్‌లైన్‌లో యువత దరఖాస్తు చేసుకోవచ్చని సికింద్రాబాద్ వాయుసేన చెందిన సార్జెంట్లు జీవన్ సింగ్, అనిల్ తెలిపారు. ఈ మేరకు బుధవారం అమలాపురంలో పలు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాలలో ఎన్‌సీసీ అధికారి కెప్టెన్ డాక్టర్ వీవీ శర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అనిల్ మాట్లాడుతూ ఇంటర్ నుంచే భారత వాయుసేనలో మంచి ఉద్యోగాన్ని పొందవచ్చన్నారు. కాగా.. విద్యార్థులను చైతన్య పరుస్తున్న సార్జెంట్లు జీవన్ సింగ్, అనిల్‌ను జేసీ నపూర్ అజయ్, డీఆర్వో సత్తిబాబు, డీవైఈఓ సత్యనారాయణరెడ్డి, ఏఈవో జి.సూర్యప్రకాష్ అభినందించారు.

నేడు సత్యదేవుని నిజరూప దర్శనం

అన్నవరం: రత్నగిరి వాసుడు సత్యదేవుడు, దేవేరి అనంతలక్ష్మి సత్యవతీదేవి, లింగాకారంలోని శంకరుడు గురువారం ఏ విధమైన ఆభరణాలు లేకుండా భక్తులకు (నిజరూప) దర్శనమివ్వనున్నారు. గత కార్తిక మాసం నుంచి ప్రతి సోమవారం మంచిముత్యాల కవచాలు ధరించి (ముత్తంగి సేవ), ప్రతి గురువారం నిజరూపు దర్శన సేవను భక్తులకు కల్పిస్తున్న విషయం తెలిసిందే. రత్నగిరి రామాలయంలో సీతారాములకు గురువారం తెల్లవారుజామున అభిషేకాలు నిర్వహించనున్నారు.

విజయువంతం..



- సత్ఫలితాన్నిచ్చిన సదస్సులు
- పెరిగిన యువత ఓట్లు
- వారిలోనూ మహిళలదే హవా
- కోనసీమ జిల్లాలో కొత్తగా 21,678 ఓట్లు

సాక్షి అమలాపురం: రాబోయే సాధారణ ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున ఓటు వేయనుంది. భారతీయ ఎన్నికల సంఘం కొత్త ఓట్ల నమోదు జిల్లాలో విజయవంతంగా సాగింది. ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేసి మరీ కొత్త ఓట్లు నమోదు చేశారు. యువతి, యవకులు సైతం ముందుకు రావడంతో జిల్లాలో రికార్డు స్థాయిలో కొత్త ఓట్లు నమోదయ్యాయి. జిల్లాలో ఓటర్ల తుది జాబితాను సోమవారం రాజకీయ పార్టీలకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అందజేసిన విషయం తెలిసిందే. గత ఓటర్ల కన్నా జిల్లా వ్యాప్తంగా ఈసారి 21,678 ఓట్లు పెరిగాయి. వీటిలో 85 శాతం 18 ఏళ్ల నుంచి 22 ఏళ్ల మధ్య వయసున్న వారివి కావడం విశేషం. యువతీ యువకులు పెద్ద ఎత్తున ఓట్లు నమోదు చేసుకున్నారు. జిల్లాలో మొత్తం ఓట్లలో మహిళల హవా నడిచినట్టే కొత్త ఓట్ల నమోదులో కూడా వారిదే అగ్ర స్థానం కావడం గమనార్హం. మొత్తం పెరిగిన ఓట్లలో పురుషులు 9,317 మంది, మహిళలు 12,366 మంది ఉన్నారు. ఏడు నియోజకవర్గాలలోనూ మహిళా ఓట్లే అధికంగా ఉండడం మరింత విశేషం.

జిల్లాలో నియోజకవర్గాల వారీగా పెరిగిన ఓట్లు

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం ఓట్లు
అమలాపురం	944	1,207	1	2,151
ముమ్మిడివరం	1,274	2,099	0	3,373
అమలాపురం (ఎస్సీ)	1,938	2,569	1	4,508
రాజోలు (ఎస్సీ)	1,589	1,912	0	3,501
పి.గన్నవరం (ఎస్సీ)	1,326	1,537	0	2,862
కొత్తపేట	1,381	1,656	0	3,037
మండపేట	865	1,386	0	2,251
మొత్తం	9,317	12,366	2	21,683

అవగాహన సదస్సులు

జిల్లాలో కొత్త ఓట్ల నమోదు అంచనాలకు మించి జరిగింది. ఇందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం సత్ఫలితాన్నిచ్చింది. జనవరి 1వ తేదీ 2024 నాటికి 18 ఏళ్ల వయసు నిండేవారు ఓటు నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా అవగాహన సదస్సులు నిర్వహించారు. గత ఏడాది సెప్టెంబర్ నుంచి మొదలైన క్యాంపెయిన్‌లో అధికారులు యువ ఓటర్లపై దృష్టి పెట్టారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. బూత్ లెవెల్ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వరకూ ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. అలాగే మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, జిల్లా స్థాయిలో డీఆర్వో, జేసీ, కలెక్టర్ నిరంతరం సమీక్షలు జరిపారు. జూనియర్ ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీలు, ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలలో ఈ సదస్సులు జరిగాయి. యువతకు ఓటు హక్కు విలువను తెలపడంతో పాటు ఫారం-6 దరఖాస్తు నమోదు వంటివి నేర్పారు. అంత కన్నా ముందు ఆధార్ ద్వారా కొత్త ఓటు నమోదుపై ఎక్కడెక్కడ అధికంగా జరిగే అవకాశ ముందనే ఒక అంచనాకు వచ్చారు. కొత్తగా ఓటు నమోదు చేయించుకున్న యువతీ యువకులు సైతం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారి ఓటు వేసేందుకు చాలా ఉత్సాహంగా ఎదురు చూస్తున్నామని చెబుతున్నారు.

ఉత్సాహంగా ఉంది



తొలిసారిగా ఓటు హక్కు వచ్చింది. చాలా సంతోషంగా ఉంది. ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదిగా గుర్తింపు పొందిన ఓటును తొలిసారిగా ఎప్పుడెప్పుడు వేస్తామా అని ఆతృతగా ఎదురు చూస్తున్నాను.

– వాసంశెట్టి శ్యామ్ కుమార్, అముజూరు, కె.గంగవరం మండలం

ఓటు వజ్రాయుధం



ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కృషి చేసేవారిని, ముఖ్యంగా యువతకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించే వారిని ఎన్నుకునే ఆయుధం ఓటు రూపంలో మా చేతికి వచ్చింది. నాకు ఓటు హక్కు రావడం సంతోషంగా ఉంది.

– కదలి సింహాద్రి, ఆత్రేయపురం

భవిష్యత్తు చూపే పార్టీకే ఓటు



ఉన్నత విద్యకు ప్రాధాన్యత ఇచ్చి భావితరాలకు భవిష్యత్తుకు బంగారు బాట వేసే పార్టీకి నా మొదటి ఓటు వేస్తాను. ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు కల్పిస్తూ విద్యార్థులు చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఆటంకం కాకుండా చూసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి.

– మొల్లేటి వినీల, రాజోలు

గొప్ప అవకాశం



మనల్ని పాలించే నేతలను మనం ఎన్నుకునే గొప్ప అవకాశం ఓటు ద్వారా వస్తోంది. నాకు ఇప్పుడు ఓటు వేసే అవకాశం దక్కింది. మనతో పాటు సమాజానికి మేలు చేసే వ్యక్తికి, నీతిగా పరిపాలించే వారికి ఓటు వేస్తాను.

– గుబ్బల లాస్య, 22వ వార్డు, గొవ్వాలని వారి వీధి, అమలాపురం

వాడపల్లి వెంకన్నకు రూ.కోటి ఆదాయం



హుండీల ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి హుండీలను బుధవారం లెక్కించగా రూ.రూ 1,02,78,663 వచ్చినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. ప్రధాన హుండీల నుంచి రూ 74,29,750, అన్న ప్రసాదం హుండీల ద్వారా రూ 28,48,913 సమకూరిందన్నారు. అలాగే విదేశీ కరెన్సీ, బంగారం 11 గ్రాములు, వెండి 739 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. హుండీల్లో పువ్వులు, కరెన్సీలు పాడైయ్యే వస్తువులు వేయరాదన్నారు. అలాగే ఆలయ క్షేత్రపాలకుడు అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయ హుండీలను లెక్కించగా రూ.2,54,454 లభించిందన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో మందపల్లి మందేశ్వర స్వామి ఆలయ దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి, పలివెల ఉమా కొప్పేశ్వరస్వామి ఈవో ఎన్‌వీఎస్ఎన్‌వీ ప్రసాదరాజు, పొడగట్లపల్లి ఉప్పలపాటి జానకియమ్మ అన్నదాన సత్రం ఈవో ఎం.రాధాకృష్ణ పర్యవేక్షణలో హుండీలను లెక్కించారు. ఎస్సై బీవై కిరణ్ కుమార్ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ధాన్యం కొనుగోళ్ల తాత్కాలిక ఉద్యోగులకు జీతాలు



డైరీని ఆవిష్కరిస్తున్న డీసీవో రాధాకృష్ణారావు, జిల్లా సహకార ఆడిట్ అధికారి మురళీకృష్ణ

అమలాపురం టౌన్: గత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ల (పీపీసీ)కు రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకే) ద్వారా నియమితులైన తాత్కాలిక ఉద్యోగులందరికీ (టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్పర్) కలెక్టర్ కార్యాలయం నుంచి జీతాలు మంజూరయ్యాని జిల్లా సహకార అధికారి (డీసీవో) ఎ.రాధాకృష్ణారావు తెలిపారు. అమలాపురంలోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ నాయకులు బుధవారం డీసీవో రాధాకృష్ణారావును కలిసి ఈ విషయమై చర్చించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సపోర్టింగ్ ఏజెన్సీలుగా వ్యవహరించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు అందించిన సహకారం కూడా ప్రొక్యూర్‌మెంట్ ప్రగతికి తోడైందని డీసీవో అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు చెందిన తాత్కాలిక ఉద్యోగులకు జీతాల బట్వాడాకు తీసుకున్న నిర్ణయంపై ఆ యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ తాత్కాలిక ఉద్యోగులు సంబంధిత మండల వ్యవసాయ అధికారిచే డ్యూటీ సర్టిఫికెట్లు తీసుకోవాలని డీసీవో సూచించారు. రెండు రోజుల్లో సదరు ఉద్యోగులకు జీతాలు మొత్తం జమ అవుతాయన్నారు. ఇదే సందర్భంగా సహకార సంఘాల ఉద్యోగుల జిల్లా యూనియన్ 2024 సంవత్సరానికి ముద్రించిన డైరీని డీసీవో విడుదల చేశారు. జిల్లా సహకార ఆడిట్ అధికారి ఎస్.మురళీకృష్ణ, సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్రరావు, ఉప ప్రధాన కార్యదర్శులు కుంపట్ల అయ్యప్పనాయుడు, మట్టపర్తి జయరామ్, కార్యవర్గ సభ్యుడు ఏఎస్ ప్రకాష్ పాల్గొన్నారు.

నాడు బాబు మోసం.. నేడు జగన్ సాయం

- రుణమాఫీతో డ్వాక్రా మహిళలకు ఆర్థిక భరోసా
- మంత్రి విశ్వరూప్



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు, మంత్రి విశ్వరూప్ తదితరులు

అమలాపురం టౌన్: నాడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కల్లబొల్లి హామీలు ఇచ్చి డ్వాక్రా మహిళలను మోసం చేస్తే.. నేడు సీఎం జగన్ అదే మహిళలకు నాలుగు విడతల రుణమాఫీ చేసి వారిని ఆర్థికంగా ఆదుకున్నారని రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. స్థానిక బాలయోగి స్టేడియంలో పట్టణానికి సంబంధించి వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా పొదుపు సంఘాలకు చేకూరిన రుణమాఫీ సొమ్ములను బుధవారం ఆయన పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు సంసాని బులినాని అధ్యక్షతన జరిగిన ఈ సభలో మంత్రి విశ్వరూప్‌తో పాటు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి ప్రసంగించారు. నాలుగు విడతల్లో పట్టణంలోని పొదుపు సంఘాలకు, డ్వాక్రా మహిళలకు రూ.20.80 కోట్ల రుణ మాఫీ జరిగిందని గుర్తు చేశారు. నాలుగో విడతకు సంబంధించి పట్టణంలోని 642 సంఘాలకు చెందిన 6,343 మంది డ్వాక్రా మహిళలకు రూ.5.20 కోట్ల రుణమాఫీ అయినట్లు చెప్పారు. పొదుపు సంఘాల ప్రతినిధులకు మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు రుణమాఫీ నమూనా చెక్కును పంపిణీ చేశారు.

ఆసరా సంబరాలు

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.ప్రియంవద, అమలాపురం మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వి.రామలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఆసరా సంబరాలను మంత్రి విశ్వరూప్ ప్రారంభించారు. నాలుగు విడతలుగా రుణ మాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి జగన్ చిత్ర పటానికి మంత్రి విశ్వరూప్, పొదుపు సంఘాల మహిళలు క్షీరాభిషేకం చేశారు. సభా ప్రాంగణంలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటైన అర్బన్ మెప్మా బజార్, ఆహా క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు. పొదుపు సంఘాల మహిళలందరికీ సభానంతరం మెప్మా సంస్థ విందు భోజనాలు ఏర్పాటు చేసింది. మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, మున్సిపల్ కౌన్సిలర్లు గొవ్వాల రాజేష్, కట్టోజు సన్నయ్య దాసు, కొల్లాటి దుర్గాబాయి, అన్నాబత్తుల పద్మ, పార్టీ నాయకులు వంటెద్దు వెంకన్నాయుడు, కుడుపూడి భరత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ వసతులు

- జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు
- విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు

పి.గన్నవరం: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా సౌకర్యాలు కల్పిస్తున్నారని నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన రూ.33 వేల విలువైన ట్యాబ్‌లను బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఎంఈఓ కోన హెలీనా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విప్పర్తి మాట్లాడుతూ మండలంలో 700 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్నట్టు వివరించారు. పోటీ పరీక్ష ఏదైనా మన విద్యార్థులు ప్రతిభ కనబరచి అత్యుత్తమ స్థానానికి ఎదగాలన్నదే సీఎం జగన్ ఆకాంక్ష అని అన్నారు. ఎంఈఓ-2 చింతా వీరభద్రం, హెచ్‌ఎం డీఎస్‌వీ ప్రసాద్, ఎస్ఎంసీ చైర్మన్ గూటం శ్రీనివాసరావు, పార్టీ నాయకులు అడ్డగళ్ల వెంకట సాయిరామ్, దాసరి కాశీ, పుచ్చకాయల నర్సింహమూర్తి, నూకపెయ్యి రాజేంద్రకుమార్, కొక్కిరి రవికుమార్, పి.రాజు, పెచ్చెట్టి రాంబాబు, పి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాలికల హక్కుల రక్షణకు కృషి



బాలికకు బహుమతి అందిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

అమలాపురం రూరల్: బాలికల హక్కుల రక్షణకు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాలికలకు మెమెంటోస్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల హక్కులు, అవకాశాలను ప్రచారం చేస్తూ వారి బలం, సామర్థ్యం పెంపొందించడం జాతీయ బాలిక దినోత్సవం ఉద్దేశమన్నారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, బాలికల సాధికారతలో భాగంగా విద్యా నైపుణ్యాలు పెంపొందించడం, వారి హక్కులను రక్షించడం, వారి చదువును ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమన్నారు. బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన 9 మందికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీఈవో కమలకుమారి, ఎంపీవో జి.సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

సత్యదేవుని సన్నిధికి ఉత్తరాది భక్తులు



సత్యదేవుని దర్శనానికి కాలినడకన వెళుతున్న ఉత్తరాది భక్తులు

అన్నవరం: జై శ్రీరామ్ అంటూ ఇక్కడి భక్తులు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో బాలరాముడిని దర్శించేందుకు తండోప తండాలుగా వెడుతుంటే ఉత్తరాది రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో భక్తులు రత్నగిరి సత్యదేవుని సన్నిధికి పోటెత్తుతున్నారు. ఏటా ఉత్తరాది రాష్ట్రాల నుంచి భక్తులు సత్యదేవుని దర్శనానికి రావడం సర్వసాధారణమే అయినా ఈసారి ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన నేపథ్యంలో అక్కడి నుంచి భక్తులు ఇక్కడకు రావడం విశేషంగా చెప్పుకోవాలి. సాధారణంగా ఉత్తరాది రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో డిసెంబర్‌లో సాగు పూర్తయి, పంటలు చేతికి వస్తాయి. దీంతో తీర్థయాత్రలకు బయల్దేరతారు. వారిలో ఎక్కువగా మధ్యతరగతికి చెందిన మధ్యవయస్కులే ఇలాంటి యాత్రలు చేస్తుంటారు.

పెరిగిన భక్తుల రద్దీ

అన్నవరంలో కొలువైన సత్యనారాయణ స్వామివారి ఆలయానికి కూడా పెద్ద సంఖ్యలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. గత నెలాఖరు నుంచి మొదలైన ఉత్తరాది భక్తుల రాక జనవరిలో మరింత పెరిగింది. గతంలో భక్తులంతా టూరిస్టు బస్‌లలోనే తీర్థయాత్రలు చేసేవారు. అయితే ఇప్పుడు ట్రైన్లు, కార్లలో యాత్రలు చేసేవారు ఎక్కువ. అయితే ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు మాత్రం ఇప్పటికి టూరిస్టు బస్‌లలోనే యాత్రలు చేస్తుండడం విశేషం. వందల కిలోమీటర్లు దూరం బస్‌లలోనే ప్రయాణించడం ఈ ఉత్తరాది భక్తుల ప్రత్యేకత.

DSCలో విజయం 'ఆదిత్య'తోనే సాధ్యం
TET+DSC
కొత్త బ్యాచ్ ప్రారంభమైనది.
JOIN IMMEDIATELY
రైల్వేలో వేలాదిగా ఉద్యోగ అవకాశాలు
RRB-ALP
ఉచిత అవగాహనా సదస్సు
28-01-2024 @ 10 AM
ఆదిత్య కాలేజ్ ఆఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ శాంతినగర్, కాకినాడ.
Ph: 98660 76669, 99639 76661

జీవితాల్లో వెలుగులు



డ్వాక్రా మహిళలకు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి నాలుగు విడతలుగా రుణమాఫీ చేసిన సీఎం వైఎస్ జగన్ మా జీవితాల్లో వెలుగులు నింపారు. ఈ రుణమాఫీ సొమ్ముతో ఆర్థిక అవసరాలు తీర్చుకుని స్వయం సమృద్ధిని సాధిస్తున్నాం. మహిళల సంక్షేమానికి జగన్ అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. వైఎస్సార్ ఆసరాతో రూ.63,500 లబ్ధి పొందాను.

– గుత్తుల విజయ రామతులసి, విజయజ్యోతి ఎంఎస్ఎస్, పెదపళ్ల, ఆలమూరు



నూతన విద్యావిధానం అమల్లో మనమే ప్రథమం

- దేశంలోనే ముందంజలో రాష్ట్రం
- వర్క్‌షాపులో నన్నయ వీసీ ఆచార్య పద్మరాజు



మాట్లాడుతున్న నన్నయ వీసీ ఆచార్య పద్మరాజు

రాజానగరం: నూతన విద్యా విధానాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తున్న రాష్ట్రాల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలో బుధవారం 'సోషల్ ఇంజినీరింగ్ యాక్సెస్ అండ్ ఇన్క్లూజన్', 'యువసాధికారత – ఉపాధి' అనే అంశాలపై వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కరిక్యులమ్‌లో 30 శాతం స్కిల్ ప్రోగ్రామ్స్ ఉండటంతో పాటు ఉపాధి అవకాశాలను పెంపొందించడంపై కూడా ప్రభుత్వం దృష్టి పెడుతోందన్నారు. ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు చదువుకునే సమయంలోనే ఇంటర్న్‌షిప్ చేసే అవకాశాలు కల్పించడంతో పాటు నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై త్వరలో యూనివర్సిటీలో శిక్షణ ఇస్తామన్నారు. ఈ వర్క్‌షాప్‌లో 'యువ సాధికారత – ఉపాధి' అనే అంశంపై బెంగళూరుకు చెందిన జీవీఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ప్రొఫెసర్ ఎస్ఎంకే భట్ట ఉపన్యసించారు. రాష్ట్రంలో జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన వంటి కార్యక్రమాలతో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సాహాన్ని అందిస్తోందన్నారు. 'సోషల్ ఇంజినీరింగ్ యాక్సెస్ అండ్ ఇన్క్లూజన్' అనే అంశంపై యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ లోకానందరెడ్డి ఐరాల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఐదేళ్లలో సాధించిన ప్రగతిని వివరించారు. ఆచార్య కేఎస్ రమేష్ కన్వీనర్‌గా, డాక్టర్ పి.ఉమామహేశ్వరిదేవి కో కన్వీనర్‌గా వ్యవహరించిన వర్క్‌షాప్‌లో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానము
అన్నవరం - కాకినాడ జిల్లా
ఆర్.సి.నెం.సియస్1/కంప్యూటర్ నెం. 481548 తేది.24.01.2024
సీల్డు టెండర్ ప్రకటన
శ్రీ స్వామి వారి దేవస్థానము నందు దిగువ పేర్కొన్న వస్తువులను ది.01.04.2024 నుండి ది.31.03.2025 వరకు (1 సంవత్సరము కాలపరిమితికి) షరతుల నందు తెలిపిన ప్రకారం సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.
1) అన్నదానం విభాగమునకు - కాయగూరలు, పాలు, పెరుగు, అరటి ఆకులు
2) ఆలయ విభాగమునకు - పుష్పాలు, పూల దండలు
3) వ్రతములు విభాగమునకు - తమలపాకులు
సీల్డు టెండర్ల పూర్తి వివరముల కొరకు ఫోన్ నెంబర్లు : 8519813124, 6301092359, 9948846574 లో లేదా ఈ కార్యాలయములో స్వయముగా కార్యాలయ పనివేళల్లో (9.00 AM నుండి 5.00 PM వరకు) సంప్రదించగలరు. సీల్డు టెండర్ల కొరకు ది.27-01-2024 నుండి ది.07.02.2024 వరకు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 05.00 వరకు కార్యనిర్వహణాధికారి కార్యాలయము నందు టెండరు షెడ్యూల్ రూ.1,000/-లు + GST రూ. 180/-లు ధర చెల్లించి పొందవచ్చును. టెండరు షెడ్యూల్ ను నిర్దేశించిన ప్రథమ ధరావత్తు సొమ్ము డిమాండ్ డ్రాఫ్టు తో పాటుగా ది.08.02.2024 వ తేదిన ఉదయం 10.00 గంటల నుండి 12.00 వరకు కలావేదిక నందు ఉంచబడి టెండరు బాక్స్ నందు దాఖలు చేయవలెను.
– కార్యనిర్వహణాధికారి

వైభవంగా ఎమ్మెల్యే చిట్టిబాబు తనయుడి వివాహం



వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి వేణు, ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తదితరులు

పి.గన్నవరం: స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తనయుడు వికాష్‌బాబు, అభిజ్ఞల వివాహ మహోత్సవం వాడ్రేవుపల్లిలో బుధవారం వైభవంగా జరిగింది. గటిగంటి వాసు ఫంక్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర మంత్రులు పినిపే విశ్వరూప్, చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణు గోపాలరావు, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీలు పండుల రవీంద్రబాబు, బొమ్మి ఇజ్రాయిల్, ఐ.వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి, పొన్నాడ సతీష్ కుమార్, జక్కంపూడి రాజా, రాపాక వరప్రసాదరావు, ఎలీజా, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పీకే రావు, ఆర్డీఓ ఎం.ముక్కంటి, అమలాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, రాష్ట్ర దృశ్య కళల అకాడమీ చైర్‌పర్సన్ కుడుపూడి సత్యశైలజ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమానికి వచ్చేసిన అతిథులకు ఎమ్మెల్యే చిట్టిబాబు, లక్ష్మి దంపతులు స్వాగతం పలికారు.

వివాహిత ఆత్మహత్య



సుజాత మృతదేహం

మామిడికుదురు: వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మామిడికుదురులో బుధవారం జరిగింది. నగరం ఎస్సై పి.సురేష్ తెలిపిన వివరాల ప్రకారం .. గ్రామానికి చెందిన మెండా సుజాత (29) ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తాపీ పని చేసుకుంటూ జీవనం సాగించే భర్త వెంకటేశ్వరరావు ఉదయం బయటకు వెళ్లిన తర్వాత ఈ ఘటన జరిగింది. స్థానికులు ఫోన్‌లో ఈ విషయాన్ని వెంకటేశ్వరరావుకు చెప్పారు. అతను హుటాహుటీన ఇంటికి వచ్చి సుజాతను కిందికి దింపి పేరూరు వై.జంక్షన్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లగా, అప్పటికే ఆమె మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. యానాం సమీపంలోని మల్లవరానికి చెందిన సుజాతకు మామిడికుదురుకు చెందిన వెంకటేశ్వరరావుతో ఆరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి నాలుగేళ్ల హేమసత్యసాయి, ఏడాదిన్నర వయసున్న నవదీప్ ఉన్నారు. మృతురాలి తల్లి పద్మావతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం రాజోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పాపం పసివాళ్లు...

- ఉమ్మెత్తకాయలు తిని 8 మంది చిన్నారులకు అస్వస్థత
- ఇద్దరి పరిస్థితి విషమం
- నల్లజర్ల మండలం పోతవరంలో ఘటన



జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులు



చిన్నారులు తిన్న కాయలు ఇవే..

నల్లజర్ల: అభం శుభం తెలియని ఆ చిన్నారులు ఆడుకుంటూ తమ నివాసం సమీపంలోని ఉమ్మెత్త చెట్టు కాయలు తిని అస్వస్థతకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పిల్లుట్ల, నాగవరం తదితర గ్రామాల నుంచి 11 కుటుంబాలు పోతవరంలోని వర్జీనియా పొగాకు క్యూరింగ్ పనులకు వచ్చాయి. రైతులు అబ్బూరి దొరబాబు, కానూరి అమ్మిరాజు పొలంలో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని, పొగాకు కొట్టు పనులు చేస్తున్నాయి. యథావిధిగా బుధవారం పొగాకు పనులకు వెళ్లగా మకాంలోని 8 మంది పిల్లలు మధ్యాహ్న సమయంలో ఆడుకుంటూ ఎదురుగా ఉన్న పాత్రుని చెరువు గట్టున ఉన్న ఉమ్మెత్తి చెట్టు కాయలను తిన్నారు. పెద్దలు పని ముగించుకుని సాయంత్రం 4 గంటలకు మకాం వద్దకు వచ్చేసరికి పిల్లలందరూ వాంతులు చేసుకోవడాన్ని గమనించారు. వెంటనే స్థానిక పీహెచ్‌సీకి, అక్కడి నుంచి జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఏలూరుకు తరలించారు. పిల్లలందరూ మూడు, నాలుగేళ్ల చిన్నారులే.

30న జెడ్పీ సర్వసభ్య సమావేశం

కాకినాడ సిటీ: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 30వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి జీఎంసీ బాలయోగి సమావేశ మందిరంలో జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన జరగనుంది. ఈ విషయాన్ని జెడ్పీ సీఈవో ఎ.రమణారెడ్డి బుధవారం తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ శాఖల ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రగతిని ప్రధాన అజెండాగా సమీక్షిస్తామన్నారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
డి నెం.2-26-1, 50 బిల్డింగ్స్ సెంటర్, వార్డు నెం.5, శ్రీనగర్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా-533003. ఫోన్: 0884-2366727
స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఇ-వేలం తేది & సమయం: తేది. 12-02-2024, ఉ. 10.30 గం.లకు
ధరావత్తు మరియు బిడ్డు సమర్పించుటకు ఆఖరి తేది: 09.02.2024, సాయంత్రం 4.00 గం.ల లోపు
కెనరా బ్యాంక్, కాకినాడ నాగమల్లితోట బ్రాంచ్ (2765), ఫోన్: 8331013634
రిజర్వుధర రూ. 38,00,000/- ధరావత్తు సొమ్ము రూ. 3,80,000/-
ఇ-వేలం తేది & సమయం: తేది. 28-02-2024, ఉ. 10.30 గం.లకు
ధరావత్తు మరియు బిడ్డు సమర్పించుటకు ఆఖరి తేది: 26.02.2024, సాయంత్రం 4.00 గం.ల లోపు
కెనరా బ్యాంక్, రావులపాలెం బ్రాంచ్ (2777), ఫోన్: 8331015635
రిజర్వుధర రూ. 39,75,000/- ధరావత్తు సొమ్ము రూ. 3,97,500/-
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింకును రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, కాకినాడ ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు.
ఇ-వేలం విధానం మరియు నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.
ప్రదేశం: కాకినాడ ప్రాంతీయ కార్యాలయం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

బ్యాంక్ ఆఫ్ బరోడా बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
రీజనల్ స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, రాజమండ్రి : 5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీసుపేట, రాజమండ్రి : 533102, ఆంధ్రప్రదేశ్
స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల
ఋణగ్రహీత : శ్రీ ఉద్దీనపు వెంకటేశ్వరరావు, తండ్రి : ఉద్దీనపు సత్యనారాయణమూర్తి, డి.నెం. 2-77, రామాలయం వీధి, ఎ.వేమవరం గ్రామం-533577, అమలాపురం మండలం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.	అస్తి నెం.1: శ్రీమతి ఉద్దీనపు వెంకటలక్ష్మి, భర్త: ఉద్దీనపు వెంకటేశ్వరరావు (2012 యొక్క 1610, తేది. 14-03-2012 ప్రకారం, అమలాపురం, ఎస్ఆర్ఓ ఆఫీస్) ...	రూ. 35,45,837.50/-	15-02-2024 ఉ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు	అస్తి నెం-1 రిజర్వు ధర రూ.19,20,000/- ధరావత్తు: రూ.1,92,000/- బిడ్ పెంపుదల రూ.10,000/-

తేది : 25-01-2024 ప్రదేశం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ బరోడా

సాక్షి క్లాసిఫైడ్స్

Education

TUTUIONS
■ ఇంటర్, డిప్లమో, బి.టెక్, Maths, అల్ సబ్జెక్ట్స్ ట్యూషన్స్ (100% పాస్ స్పెషల్ బ్యాచ్) E-CET, EAMCET, NEET, JEEE, స్పోకెన్ ఇంగ్లీష్, బి.టెక్ అకాడమి, రాజమండ్రి ✆ : 92472 46181 [R-221]

ONE SITTING
■ One Sitting, 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc, MBA, BBA, BCA, B.Tech, Diploma, Agriculture, Pharmacy, Nursing (for dropouts / backlogs) from UGC recognised universities. Exams in February / March. Cont : 73383 76874 [R-306]

Real Estate

COMMERCIAL FOR SALE
■ Very Good Commercial Show Room Land NH-16 Facing 4.06 Aceras Beside COCO Farms Gollaprolu E.G. Dist. Ph : 98481 94304 [V-903]

SITE FOR SALE

PLOT FOR SALE

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2386]

TOURS & TRAVELS
■ చార్‌ధామ్ రైలు యాత్ర 12.6.24 తేది. 16 రోజులు. టికెట్:32000/-. రామేశ్వరం బస్సు యాత్ర. 6.2.24 తేది. 5రోజులు. టికెట్: 8000/-. కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-23044]

Wanted

■ తుని దగ్గర ఇంట్లోనే ఉంటూ, ఇంటిపని, వంటపని చేయుటకు ఏ బాదరబందీ లేని ఆడ పనిమనిషి కావలెను. ఆసక్తికరమైన జీతం + రూమ్ సౌకర్యం కల్పించబడును. ✆ : 91434 44888 [R-1171295]
■ రాజమండ్రి ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు పర్మినెంట్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ స్త్రీ/పురుషులు కావలెను. సంప్ర: ✆ : 91777 21888, 98856 95666 [R-6544]

■ స్పాట్ జాయినింగ్. ప్రభుత్వ సంస్థలలో అవుట్ సోర్సింగ్, డిపార్ట్‌మెంటల్ జాబ్స్, కంప్యూటర్ Op., సూపర్ వైజర్, క్లరికల్ జాబ్స్ కలవు. జీ: 18000 to 24000 ✆ 8297922999 [T-4864]
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18 K. ఫోన్. 9640258899 / 9640468899. [H-787876]
■ నర్సింగ్ స్టాఫ్ కావలెను. డా బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ మల్కిపురం ప్రముఖ హాస్పిటల్ నందు నైట్‌డ్యూటీలో పనిచేయుటకు పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥95151 07348. [P-779409]
■ బాలాజీ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5వేలు కమీషన్ ✆ 92814 52843, 92814 52828 [B-1239061]
■ రామకృష్ణ గ్రూపు, (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ:జీ: 15-21 వేలు, ఏజెంట్లకు 5వేలు కమీషన్ ✆ 6281208567, 8247450643 [B-1239060]
■ KINET LIFE SCIENCES Wanted Sales Executive & Area Managers. Location: Amalapuram & Kakinada. Exp.:Minimum 2 to 4 Years. Qlf: BFSc / M.s.c Aqua Culture Cell: 9014323846. Contact: snsharif@gmail.com [NA-10436]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

